# డల్లాస్‌లో 'నెలనెలా తెలుగు వెన్నెల'



డల్లాస్: తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్(టాన్‌టెక్స్) సాహితీ విభాగం తెలుగు సాహిత్య వేదిక 'నెలనెలా తెలుగు వెన్నెల' పదకొండో కార్యక్రమాన్ని ఇటీవల డల్లాస్‌లో నిర్వహించింది. డి ఎఫ్‌డబ్ల్యూ హిందూ దేవాలయం లైబ్రరీలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రవాస తెలుగువారు పాల్గొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఎసిపి కె. అరవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాహిత్య వేదిక వ్యవ స్థాపకుల్లో ఒకరయిన ప్రసాద్ తోటకూర ఆహూతులకు స్వాగతం పలికారు. డాక్టర్ రమణ జువ్వాది ఎసిపి అరవిందరావును సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల అరవిం దరావు సంతోషం వ్యక్తం చేశారు.



చంద్ర కన్నెగంటి రచయిత ఉదయ భాస్కర్‌ను సభకు పరిచయం చేశారు. 'కవిత్వమొక తీరని దాహం-న ూరేళ్ల తెలుగు కవిత విహంగ వీక్షణం' అనే అంశంపై ఉదయ భాస్కర్ సోదాహరణ ప్రసంగం చేశారు. డాక్టర్ గన్నవరపు నర్సింహామూర్తి, అనంత్ మల్లవరపు, ఎంవిఎల్ ప్రసాద్, ప్రొఫెసర్ పి. జగదీశ్వరన్, శ్యామ్ థామస్, డాక్టర్ రమణ జువ్వాది తమ సాహిత్యాభిలాషను సభికులతో పం చుకున్నారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఆళ్ల దేశభక్తి గీతాలాపన, శ్రీమతి శ్యామల రుమాల్లా తత్వ గీతాలాపన చేశారు.

కార్యక్రమం చివర్లో ఎసిపి అరవిందరావు, రచయిత ఉదయ భాస్కర్‌లకు సన్మానం చేశారు. కోటేశ్వరరావు చేకూరి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. 'నెలనెలా తెలుగు వెన్నెల' తదుపరి కార్యక్రమాన్ని జులై 12న నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.